ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.ఎ.ఎస్ – శ్రీ గోపాలకృష్ణ ద్వివేది, ఐ.ఎ.ఎస్ (1993), ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ - అదనపు విధుల భత్యం మంజూరు - ఉత్తర్వులు - జారీచేయబడినది.

సాధారణ పరిపాలన (ఎస్ సి .ఏ) శాఖ

జి ఓ ఆర్ టి సంఖ్య.1977 తేది:- 10- 09-2018

క్రింది వాటిని పరిశీలించండి:-

1) జి ఓ ఆర్ టి సంఖ్య.872, సాధారణ పరిపాలన (ఎస్ సి .ఏ) శాఖ, తేది.23.04.2018.
2) జి ఓ ఆర్ టి సంఖ్య.1077, సాధారణ పరిపాలన (ఎస్ సి .ఏ) శాఖ, తేది.17.05.2018.
3) జి ఓ ఆర్ టి సంఖ్య.1815, సాధారణ పరిపాలన (ఎస్ సి .ఏ) శాఖ, తేది.20.08.2018.
4) శ్రీ గోపాలకృష్ణ ద్వివేది, ఐ.ఎ.ఎస్ (1993), ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ వారి లేఖ తేది. 05.09.2018.

***

ఉత్తర్వు :-

పై సూచిక 4 లో నివేదించిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఎఫ్ ఆర్ నియమము 49 మరియు నియమము 13 (బి), అఖిల భారత సర్వీసులు (పే) నియమాలు, 2016 ప్రకారం, శ్రీ గోపాలకృష్ణ ద్వివేది, ఐ.ఎ.ఎస్ (1993) కు తన ప్రస్తుత విధులు అయిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ తో పాటు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (సర్వీసులు), సాధారణ పరిపాలన శాఖ యొక్క అదనపు విధులను తేది 04.06.2018 నుండి 21.08.2018 వరకు గల కాలానికి గాను నిర్వహించినందులకు గాను అదనపు విధుల భత్యంను అతని వేతన చెల్లింపులో 1/5 వ వంతున తేది.04.06.2018 నుండి తేది.21.08.2018 వరకు గల కాలానికి గాను మంజూరు చేయడమైనది.

2. శ్రీ గోపాలకృష్ణ ద్వివేది, ఐ.ఎ.ఎస్ (1993) యొక్క జీతం మరియు అదనపు వేతనముల మొత్తం నెలకు రూ.2,25,000/- లకు మించకూడదు.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారిచేయడమైనది)

ముఖేష్ కుమార్ మీనా

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)(i/c)

ప్రతి

శ్రీ గోపాలకృష్ణ ద్వివేది, ఐ.ఎ.ఎస్ (1993), ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ.

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (సర్వీసులు), సాధారణ పరిపాలన శాఖ.

చెలింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్, విజయవాడ.

<u>ఇందలి ప్రతి:</u>

పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య (O.P.) శాఖ.

అకౌంటెంట్ జనరల్ (A & E), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ఎస్. సి /ఎస్ ఫ్.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారి (యస్ .సి)